విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 05 నవంబర్ 2024 8 పేజీలు

సమగ్ర అభివృద్ధే ధ్యేయం

ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

- అధికారులు - ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేద్దామని పిలుపు
- పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యేలు
- సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితేనే అభివృద్ధి
- భూ ఆక్రమదారులపై చర్యలు తీసుకోవాలి
- పెండింగ్ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలి
- పేర్నమిట్ట చెరువులు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌గా మార్చాలి
- టిట్కో ఇళ్లు పూర్తి చేసి ఇవ్వాలి
- రోడ్లు మరమ్మతులు తక్షణమే చేపట్టాలి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష మండలి సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసన మండలి సభ్యులు తూమాటి మాధవరావు, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా.నూకసాని బాలాజీ, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్, ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, దర్శి, యర్రగొండపాలెం, ఎస్.ఎన్ పాడు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు, కందుల నారాయణరెడ్డి, డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, డా.బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి - మిగతా 2 లో

హామీలు అమలు చేయాలి

వ్య.కా.స రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకట్రావు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సార్వత్రిక ఎన్నికల ముందు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.వెంకట్రావు సోమవారం గ్రీవెన్స్‌సెల్‌లో జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు పూర్తవుతున్నప్పటికీ సూపర్ సిక్స్ పథకాల అమలుపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తప్పు పట్టారు. తక్షణమే - మిగతా 2 లో

ఎదురెదురుగా వస్తూ ఢీకొన్న బైకులు

ఒకరు మృతి, పలువురికి తీవ్ర గాయాలు

2లో

'సూపర్ సిక్స్' అమలు చేయాలి

వ్య.కా.స జిల్లా కార్యదర్శి శ్రీధర్ డిమాండ్

విశాలాంధ్ర - బాపట్ల : ఎన్నికల్లో ఎన్డీయే కూటమి నాయకులు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేసి వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి జెల్డి భాగ్య శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు ఇతర హామీలను కూడా తక్షణమే అమలు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశాన్ని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ తల్లికి వందనం అమలు చేయకపోవడం వల్ల వ్యవసాయ కార్మికుల పిల్లల ఫీజులు పెనుభారంగా మారి చదువులు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలతో గ్రామాల్లో, పట్టణాల్లో నివసిస్తున్న పేద ప్రజానికానికి ఎంతో కొంత కుటుంబాలకు ఆర్థిక సహాయం తోడువుతుందని, సూపర్ సిక్స్ హామీలు అమలు కాకపోవడంతో పేదలు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని శ్రీధర్ అన్నారు. స్కూల్‌కి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15000లు అందించాలని, సాంకేతిక కారణాలను పక్కన పెట్టి అర్హులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్ల ఇవ్వాలని, ఈ కార్యక్రమంలో మామిడి బత్తుల అశోక్,కంచర్ల యేసు రత్నం, పమిడిబోయిన రామాంజనేయులు, కొకి దేవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

భైరవకోనలో పటిష్ట బందోబస్తు

2 లో

జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన భైరవకోనలో కార్తీకమాసం సందర్భంగా భక్తులు, పర్యాటకులు అధిక సంఖ్యలో సందర్శించారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్ఐ ఆర్ సుమన్ తెలిపారు. సోమవారం భైరవకోనలోని పార్కింగ్ ప్రదేశాలను జలపాతం వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలించారు.

- విశాలాంధ్ర, సీఎస్‌పురం :

మానవత్వం చూపిన కలెక్టర్

- నిస్సహాయత కుటుంబానికి ఆర్థిక సాయం, ఉద్యోగ భద్రత
- 15 రోజుల వ్యవధిలోనే అర్జీ పరిష్కారం
- బాధితుల ఆనందోత్సాహం

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మానవత్వం చాటుకున్నారు. పుట్టెడు దుఃఖంతో గర్భశోకంతో నిండిపోయిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఓ తల్లి మొహంలో కలెక్టర్ చిరునవ్వు తెప్పించిన ఘటన కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కనిపించింది. కుటుంబానికి ఆధారమైన కొడుకు ఉద్యోగం చేస్తూ అకస్మాత్తుగా మృతి చెందిన కుటుంబానికి కలెక్టర్ అండగా నిలిచారు. కుటుంబ ఆర్థిక భారాన్ని మోసే కుమారుడు చనిపోవడంతో కుటుంబ పోషణ జరగక అల్లాడుతున్న కుటుంబానికి 15 రోజుల వ్యవధిలోనే రూ.5 లక్షల ఆర్థిక సహాయం, అదే కుటుంబంలోని ఓ వ్యక్తికి ఉద్యోగ భద్రత కల్పించి బాసటగా నిలిచారు. వివరాల్లోకి వెళితే కర్లపాలెం మండలం పేరలి పంచాయతీ పాతపాలెంకు చెందిన దోమతోటి విజయమ్మ కుమారుడు సందీప్ విద్యుత్ శాఖ లైన్ మాన్‌కి సహాయకుడిగా పనిచేస్తూ విద్యుత్ షాక్ తగిలి 2022 నవంబర్ నెలలో మృతి చెందాడు. కుటుంబానికి ఆధారంగా ఉన్న కుమారుడు మృతి చెందడంతో కుటుంబం అంతా ఆర్థిక భారంతో కృంగిపోయింది. బ్రతకటం కష్టంగా మారడంతో పాటు ఆర్థిక సమస్యలు రోజురోజుకి వెంటాడుతున్నాయి. సహాయం కోసం స్పందనలో అనేక అర్జీలు ఇచ్చి విన్నవించుకున్నా ఫలితం శూన్యం. ఈ నేపథ్యంలో 15 రోజుల క్రితం జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళికి విజయమ్మ తన ధీన గాధ చెప్పుకుంటూ అర్జీ అందజేశారు. మానవతా దృక్పథంతో స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే విద్యుత్ శాఖలో పనిచేస్తున్న తన స్నేహితునికి విషయం చెప్పి ఆర్థిక సాయం అందించాలని కోరారు. 15 రోజుల వ్యవధిలోనే విజయమ్మ కుటుంబానికి రూ.5 లక్షల నగదు ఆర్థిక సాయం అందించి ఉద్యోగ భద్రత కల్పించారు. దీంతో ఆ కుటుంబం ఆనందానికి అవధులు లేవు. బ్రతుకు భారంగా దిన దిన గండంగా గడుస్తున్న వారి కుటుంబానికి - మిగతా 2 లో

నూతన విద్య విధానంలో కాషాయకరణను వ్యతిరేకించండి

విశాలాంధ్ర-కనిగిరి : నూతన విద్యా విధానంలో విద్యా కాషాయకరణను వ్యతిరేకించాలని ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు సయ్యద్ యాసిన్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ పట్టణ 20వ మహాసభలు స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఆవరణంలో జి సురేష్ భాగ్య అధ్యక్షతన నిర్వహించారు. మహాసభను ఉద్దేశించి యాసిన్ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలని మెనూ చార్జీలను పెంచాలని కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సిహెచ్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ విద్యను పేద విద్యార్థులకు దూరం చేస్తున్నారని నూతన విద్యా విధానంలో మార్పులు రావాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టాయిలెట్స్ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. మహాసభలకు ముందు ఏఐఎస్ఎఫ్ జెండాను జిల్లా నాయకులు సిహెచ్ పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు మహాసభలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు జివి రామారావు పి.మోహన్ షేక్ ఆసిన్ వలి ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు తదితరులు సభను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ పట్టణ నూతన సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా టి సంజయ్ బాబు, కార్యదర్శిగా జి.సురేష్, ఉపాధ్యక్షులుగా టి.జీవన్ బాబు సహాయ కార్యదర్శిగా డి.హరిప్రసాద్, కోశాధికారిగా దీక్ష మరియు కమిటీ మెంబర్లుగా నెహెమియా, చరణ్, మౌలిక, రమ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ సయ్యద్ ఇర్ఫాజ్ భాగ్య సభిహా పాల్గొన్నారు.

భైరవకోనలో పటిష్ట బందోబస్తు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : భైరవకోనలో కార్తీకమాసం సందర్భంగా భక్తులు, పర్యాటకులు అధిక సంఖ్యలో సందర్శించారు. స్థానిక ఎస్ఐ ఆర్ సుమన్ సోమవారం భైరవకోనలోని పార్కింగ్ ప్రదేశాలను జలపాతం వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలించారు. భైరవకోనకు వచ్చే భక్తులు రెండవ సోమవారం మరియు పౌర్ణమిరోజున అధిక సంఖ్యలో భక్తులు సందర్శిస్తారని భైరవకోనకు వచ్చే టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనదారులు వాహనాలను భైరవకోనలోని పోలీసు చెక్‌పోస్టు వద్ద పార్కింగ్ చేసుకోవాలన్నారు.

మానవత్వం చూపిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

కొండంత అండగా కలెక్టర్ వెంకట మురళి నిలిచారని ఆనందాన్ని పంచుకుంటున్నారు. దీనిలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వెంకట మురళికి కృతజ్ఞతగా చిరుకానుకను అందించి వారి ఆనందాన్ని పంచుకున్నారు.మానవత్వంతో కలెక్టర్ చూపిన చొరవ అందించిన సహకారం మరువలేనివని జిల్లా కలెక్టర్‌కు ప్రశంసలు వెల్లువెత్తున్నాయి. జిల్లా కలెక్టర్ విధి నిర్వహణలో కచ్చితత్వం ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్నారు.

హామీలు అమలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తేనే బడుగు బలహీన వర్గాలకు ప్రయోజనం జరుగుతుందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తల్లికి వందనం అమలు చేయక పోవడంతో పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలతో గ్రామాల్లో, పట్టణాల్లో నివసిస్తున్న పేదలకు ఎంతోకొంత ఆర్థిక తోడ్పాటు అందుతుందని తెలిపారు. ఈ సూపర్ సిక్స్ హామీలు అమలు కాకపోతే పేదలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. ప్రస్తుతం పేదలకు మూడు సిలిండర్ల పథకం ఒక్కటే అమల్లో ఉందని, మిగిలిన ఐదు హామీలు కూడా తక్షణమే అమలు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆర్ వెంకట్రావుతో పాటు మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ విజయ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గద్దల రవి, రాష్ట్ర సమితి సభ్యురాలు ఆర్ లక్ష్మి, ఒంగోలు సీపీఐ మండల కార్యదర్శి సుధాకర్‌తో ఆర్ శేషారత్నం పాల్గొన్నారు.

ఎదురెదురుగా వస్తూ ఢీకొన్న బైకులు

- ఒకరు మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- రెండు బైకులు పూర్తిగా దగ్ధం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని వెల్లంపల్లి వద్ద 544డి జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈఘటనలో ఒకరు మృతి చెందగా ఒకరికి శరీరం సగ భాగం కాలిపోయింది. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. వారు ప్రయాణిస్తున్న రెండు బైకులు పూర్తిగా దగ్ధం అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెల్లంపల్లి చిన్న నాగయ్య 42 కుంట వైపు నుండి తాను నివాసం వుంటున్న త్రిపురాంతకం పంచాయతీలోని కొస్టాలు వెళ్తున్నాడు. అదే సమయంలో త్రిపురాంతకం నుండి రాజు, సునీల్ ఇద్దరు స్నేహితులు తమ సొంత గ్రామం అయిన గొల్లపల్లి బయలుదేరారు. వీరిరువురు వెల్లంపల్లి సమీపానికి చేరేసరికి రెండు బైకులు అదుపు తప్పి ఎదురు ఎదురుగా ఢీకొట్టుకున్నాయి. దీనితో ఒక బైక్ పెట్రోల్ ట్యాంక్ మూత ఊడిపోయింది. బైకులు ఢీకొన్న క్రమంలో మంటలు చెలరేగి రెండు బైకులు దగ్ధం అయ్యాయి. ఈ క్రమంలో వెల్లంపల్లి చిన్న నాగయ్య అక్కడికి అక్కడే మృతి చెందాడు. మరో బైకుపై వున్న రాజు ఒంటిపై పెట్రోల్ పడి సగ భాగం కాలిపోయింది. సునీల్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. హైవే అంబులెన్స్ సహాయంతో క్షతగాత్రులను మెరుగైన వైద్యం నిమిత్తం పల్నాడు వైద్య శాలకు తరలించారు. విషయం తెలుసుకున్న యస్ఐ శివ బసవరాజు ఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో మంటలను ఆర్పించారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడిని పోస్ట్ మార్టం నిమిత్తం వై పాలెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

సమగ్ర అభివృద్ధే ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

టి.చంద్రశేఖర్, బి.ఎన్ విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, దాని అనుబంధ శాఖలైన ఉద్యాన శాఖ మైక్రో ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖలతో పాటు ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖలకు సంబంధించి అజెండా అంశాలపై చర్చించగా పలువురు శాసన సభ్యులు పలు సమస్యలను మంత్రులు, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగే తొలి జిల్లా సమీక్ష మండలి సమావేశంలో వ్యవసాయ శాఖ మరియు దాని అనుబంధ శాఖలైన ఉద్యాన శాఖ మైక్రో ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖలతో పాటు ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాలపై కూలంకషంగా ప్రశాంత వాతావరణంలో చర్చించడం జరిగిందని, సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. వెనుకబడిన ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా అందరూ కల్సి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో జిల్లాలో పనిచేసిన మంత్రుల పేర్లను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేరు పేరునా గుర్తుచేస్తూ ప్రకాశం జిల్లా పరిపాలనలో వారి పాత్ర ఎంతో వుందని గుర్తుచేశారు. ప్రకాశం జిల్లా పూర్తిగా వర్షాధారం పై ఆధారపడిన జిల్లా అని, రైతులందరూ అభివృద్ధి చెందాలన్నా, బీడు భూములను వినియోగంలోకి తీవాలన్నా జిల్లాలోని సాగు నీటి ప్రాజెక్టును పూర్తీ చేసుకున్నప్పుడే జిల్లా అభివృద్ధి సాధ్యమౌతుందని మంత్రి అన్నారు. జిల్లాలో వెలిగొండ, గుండ్లకమ్మ, రామతీర్థం ప్రాజెక్ట్ ముఖ్యమైన ప్రాజెక్ట్ వున్నాయని, అందులో ముఖ్యమైన వెలిగొండ ప్రాజెక్ట్ ను పూర్తీ చేసుకొంటే ప్రకాశం జిల్లాతో పాటు నెల్లూరు, కడప జిల్లాలకు కలిపి మొత్తం 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు, సుమారు 22 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తీ అయితే నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు, ఉదయగిరి నియోజక వర్గాలకు సాగు, తాగు నీరు అందుతుందని మంత్రి వివరించారు. నేడు ఒంగోలు జాతి ఆవులు, ఎద్దులు అంతరించే పరిస్థితి ఏర్పడిందని, ప్రసిద్ధి చెందిన ఒంగోలు జాతి ఆవులను, ఎద్దులను వృద్ధి చేసుకోవాల్సిన భాధ్యత మనందరిపై వుందని మంత్రి అన్నారు. జిల్లాలోని చదలవాడ పశు క్షేత్రాన్ని పూర్తీ స్థాయిలో సమగ్రంగా అభివృద్ధి చేసి ఒంగోలు జాతి ఆవులు, ఎద్దులను వృద్ధి చేసుకొనేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో 50 గోకులంలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, అందుకనుగుణంగా గోకులం నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఆవు నేయి ప్రాధ్యానత ఎంతో వుందని, ఏ ఆలయంలోనైనా ఆవు నేయితో కార్యకలాపాలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అందువలన పశు సంపద పెంచడంలో భాగంగా గేదెలతో పాటు ఆవులను కూడా వృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అందులో భాగంగా ఆవు సంపదను వృద్ధి చేసేందుకు డ్వాక్రా మహిళలకు, రైతులకు ఎక్కువ శాతం సబ్సిడీతో యూనిట్స్ మంజూరుకు చర్యలు తీసుకొనేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో మత్స్యకారులు ప్రయోజనాలు దెబ్బతినకుండా తమిళనాడు ప్రభుత్వంతో చర్చించి ప్రకాశం జిల్లా ప్రాంతానికి తమిళనాడుకు చెందిన హై స్పీడ్ మరబోట్లు రాకుండా చర్చించడంతో పాటు సమగ్రమైన నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ప్రకాశం జిల్లాలో 890 దేవాలయాలు, 111 ధార్మిక సంస్థలు వున్నాయని వీటి అన్నింటికీ కమిటీలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు. జిల్లా లో సర్వీసు ఈనాం భూములు అన్యాక్రాంతం కాకుండా అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. దేవాదాయ శాఖకు సంబంధించి లీజు ద్వారా జిల్లాకు 2023-24 సంవత్సరంలో 8.58 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ప్రకాశం జిల్లాను అన్నీ రంగాల్లో అభివృద్ధి పదంలో ముందు నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ జిల్లాను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాకు జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరగా పూర్తీ చేసేలా ప్రణాళికా బద్దంగా ముందుకు పోవడం జరుగుచున్నదన్నారు. గత నెలలో ఇరిగేషన్ శాఖ మంత్రి స్వయంగా వచ్చి వెలిగొండ ప్రాజెక్టు పరిస్థితిని చూడటం జరిగిందన్నారు. జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం కింద చేపట్టిన పనులన్నీ రానున్న రెండు నెలల్లో పూర్తీ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను పూర్తీ చేసేలా కృషి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ స్థల విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద జిల్లా అని, ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, మూసీ, పాలేరు నదులు ప్రవహిస్తున్నాయన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద గుండ్లకమ్మ, రామతీర్థం ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికను రూపొందించడం జరిగిందని, ఇప్పుడు వున్న జిడిపి రేటు 50,350 కోట్లను రానున్న 5 సంవత్సరాల కాలంలో 15 శాతం వృద్ధితో ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. జిల్లాలో చేపట్టిన అనేక ప్రాజెక్టులకు సంబంధించిన భు సేకరణ ప్రక్రియలను పూర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో చేపట్టిన ప్రధాన ప్రాజెక్టు అయిన వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తీ చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని కలెక్టర్ తెలిపారు. స్వీకారం కార్యక్రమం కింద జిల్లా లోని అన్నీ సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. జిల్లా లో ఉపాధి హామీ పథకం కింద మెటీరియల్ కంపోనెంట్ కింద 120 కోట్ల రూపాయలు మంజూరుచేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఎస్.సి ఎస్.టి కాలనీల్లో సిసి రోడ్లు, సైడు కాలువలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి రీ సర్వే ఏర్పడిన సమస్యలను తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తీ చేస్తే సుమారు 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు, 22 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందని, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ ప్రాజెక్టును పరిచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జిల్లాలో అన్నీ ప్రభుత్వ అతిథి గృహాలు దెబ్బతిన్నాయని, వాటిని ఆధునీకరించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు కూడా చాలా వరకు దెబ్బతిన్నాయని, వాటిని కూడా ఆధునీకరించాల్సిన పరిస్థితి వుందని జిల్లా ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : రైతన్నలకు పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలు ఇచ్చి, వెలుగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని కోరుతూ సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు, మండల కేంద్రం మైన కొనకనమెట్లలోని గ్రామ సచివాలయంలో, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం చేసిన వారిలో ఏపీ రైతు సంఘం కార్యదర్శి పివి కొండయ్య రైత్సంగం నాయకులు ఎస్ వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి కే కోటేశ్వరరావు సిపిఐ నాయకులు సిహెచ్ పెద్ద సిద్దయ్య, వెంకట్ రెడ్డి మాలకొండయ్య, గురవయ్య, కృష్ణయ్య ,ఎస్ వెలుగొండ రెడ్డి పలు రైతులు పాల్గొన్నారు.

సర్పంచులు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు, మండల కేంద్రమైన కొనకనమిట్లలోని, ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయితీ విస్తరణాధికారి శ్రీదేవి ధ్వక్షతన సోమవారం మండలంలోని గ్రామ పంచాయతీయుల సర్పంచ్‌లకు పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో క్లాప్ మిత్రలు, పంచాయితీలోని విద్యుత్ చార్జీలు చెల్లింపులు, గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, పనులు చేసిన వారికి బిల్లులు చేయాలని ఆదేశించారు. వారికి పలు సూచనలు సలహాలు చేశారు ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక త్రిపురాంతక స్వామి ఆలయంలో పర్యవేక్షణలో సోమవారం డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాసరావు తన్నీరు మోహనరావు ఎం రామారావు కే నాగాంజనేయులు ఉప సర్పంచ్ ఇన్నమూరి వెంకటసుబ్బయ్య పర్యవేక్షణలో అయ్యప్ప స్వాముల అన్నదాన వేడుకలను ప్రారంభించారు. డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 21 సంవత్సరాల నుండి దాతలు సహకారంతోనే అయ్యప్ప తదితర స్వాముల మాలలు ధరించిన భక్తులకు ప్రతి ఏటా కార్తీక మాసంలో అన్నదాన వేడుకలను 41 రోజులు పాటు అయ్యప్ప స్వాముల అన్నదాన వేడుకలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప శివ భవాని శ్రీ వెంకటేశ్వర స్వామి మాలలు ధరించిన సుమారు 100 మంది భక్తులు అన్నదాన పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి

కేవీవీ ప్రసాద్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ డిమాండ్ చేసారు. త్రిపురాంతకం మండలం లోని మేడపి గ్రామ సచివాలయంలో ఎన్నికల హామీకి సంబంధించిన వినతిపత్రం అధి కారులకు అందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.గత ప్రభుత్వ విధానాల వల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబంపై సుమారు 2 లక్షల 45 వెల రూపాయల రుణం బారం పడింది అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి మరో ప్రక్క కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలు ముంచేతాయని అయన అన్నారు.దీనితో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఖరీఫ్ సీజన్లో సుమారు 12 లక్షల ఎకరాల్లో రైతాంగం పంటలు వేయ్య లేకపోయారు అన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగిసింది.రబీ సీజన్ ప్రారంభమై రైతులు పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్న దశలో మీరు ప్రకటించిన రైతుకు 20 వేల రూపాయల పెట్టుబడి సాయం ఇచ్చి ఆదుకోవాలని అయన కోరారు.రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం గత 5 సంవత్సరాలుగా అటకెక్కింది అన్నారు. ఈ దశలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరుకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అని ప్రసాద్ అన్నారు. అలాగే వెనకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలతోపాటు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు రాబోయే బడ్జెట్ కేటాయించి సాగునీటి రంగ అభివృద్ధికి తోడ్పడాలని అయన కోరారు.రాష్ట్రంలో సుమారు 40 వేలకు పైగా ఉన్న చెరువుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యధికంగా 21 వేలకు పైగా ఉన్నాయి అన్నారు. గత అనేక సంవత్సరాలుగా చెరువులు ఆక్రమణలకు గురై కనీస మరమ్మత్తులకు నోచుకోలేదు అని గుర్తు చేశారు.చెరువుల పునరుజ్జీవనానికి ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన కోరారు. 32 మంది విద్యార్థుల ప్రాణ త్యాగాలు, ప్రజాప్రతినిధుల రాజీనామాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం కాకుండా నిలువరింప చేసేందుకు కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకు రావాలని అన్నారు. ఉక్కుతో పాటు రైతులకు అవసరమైన పుష్కర యూరియా (అమ్మోనియం సల్ఫేట్) క్రూడ్ అయిల్, కోల్టెర్వాష్ అయిల్, గ్యాస్, ఆంధ్రా సీన్ ఆయిల్, హేవీ క్రూర్ బెంబాల్ తదితర 20 ఉత్పత్తులను ఉక్కు ఫ్యాక్టరీ అందిస్తూ దేశ ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది అన్నారు. ఇటువంటి ప్రయోజనకరమైన ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకాన్ని వ్యతి రేకించాలని డిమాండ్ చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వై.యస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో పలు జిల్లాల్లో సెజ్ పేరుతో పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం రైతుల నుండి సేకరించిన భూములు వినియోగించ నందున ఆ భూములను తిరిగి రైతాంగానికి అప్పగించాలి అయన డిమాండ్ చేసారు.ప్రస్తుత రబీ సీజన్లో రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా సొమ్ము ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య, రామయ్య, డాంగే, వెంకటేశ్వర్లు,బాల నాగయ్య, వెంకట సుబ్బయ్య, సూర్యనారాయణ, గురవయ్య, కోటయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు కార్తీక శోభ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని శివాలయాలు కార్తీక శోభ సంచరించుకున్నారు. తాళ్లూరులో గంగా పార్వతి సమేత రామ లింగేశ్వర స్వామి, గుంటి గంగలో శివాలయం, శివరామపురంలోని అగస్తీశ్వరా లయం, బొద్దికూరపాడు, మాధవరం, లక్కవరంల లోని శివాలయాలలో వేకువ జాము నుండే భక్తులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. మాల ధారులైన స్వాములు ఆయా ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు భక్తులకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేసి తీర్థ ప్రసాదాలు అందజేసారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : సీఎం చంద్రనాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్‌లను పునరుద్ధరించాలని జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దార అంజయ్య కోరారు. తాళ్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమ వారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. దార అంజయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసుల్లో పెండింగ్ లో ఉన్న బడ్జెట్ ను సైతం వెంటను విడుదల చెయ్యాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ పూచికత్తుతో ఇచ్చే ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి, ఎన్ ఎస్ ఈ ఎఫ్‌డిసి పథకాలను కూడ ప్రారంభించాలని కోరారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ఎస్సీ, ఎస్టీ, బీసి నిరుద్యోగ యువతకు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి అవసరమ్యే రుణ పథకాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం తెప్పించాలని కోరారు. బ్యాక్ లాగ్ పోస్టులను విడుదల చెయ్యాలని అన్నారు. పథకాలను పునరుద్ధరించి నిథులను విడుదల చెయ్యాలని కోరారు. గత ప్రభుత్వం ఆయా కార్పోరేషన్లకు నిథులు కేటాయించక నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో బంటుపల్లి ప్రకాశ్, జనుమాల వెంకటేశ్వర్లు, రమణయ్య, శీను పాల్గొన్నారు.

గిరిజనులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

సీపీఐ నేత సయ్యద్ రామారావు

విశాలాంధ్ర-కనిగిరి : గిరిజన తెగలకు చెందిన ఎస్టీ కుటుంబాలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ మండల కార్యదర్శి జిబి రామారావు అన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ మాట్లాడుతూ ఎంతో కాలంగా తలదాచుకోవడానికి ఇల్లు లేక అద్దె ఇళ్లలో నివాసాలు ఉంటున్న 100 గిరిజన కుటుంబాలు ప్రభాకర్ బోర్డు వెనుక వైపు సర్వే నెంబర్ 19లో నివాసం ఏర్పాటు చేసుకొని జీవనము సాగిస్తున్నారని వారందరికీ ఇంటి నివేశన స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి జిబి రామారావు మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో కాశిరెడ్డి కాలనీ బొగ్గులగొంది వివిధ ప్రాంతాలలో నివాసాలు ఉంటున్న ఎస్టీ కుటుంబాల వారికి ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఖాసింవలి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి రమణయ్య జయంపు కోటయ్య అంకమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రుచికరమైన భోజనం అందించండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో రుచికరమైన భోజనాన్ని తయారుచేసి అందించాలని మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి చంద్ర మౌళీశ్వర అన్నారు. సోమవారం మండలంలోని మొగళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్నిపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని పిల్లలకు అందించాలని సూచించారు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు దాసు ప్రసాద్, దేవి రెడ్డి రామిరెడ్డి ప్రధానోపాధ్యాయులు ఒంగోలు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

పువ్వాడి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-పామూరు : పట్టణ సుందరీకరణకు ఐదు కోట్ల రూపాయలను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంజూరు చేయించడం వెంటనే సిమెంట్ రోడ్లు నిర్మాణాలు చేపట్టడం అభినందనీయమని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పట్టణంలోని విరాట్ నగర్ లో 50 లక్షల రూపాయలతో అంతర్గత సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులను వెంకటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతను పాటించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నొసం నాగేంద్ర చారి, టిడిపి పట్టణ ఫోర్ మెన్ కమిటీ పందిటి హరీష్, ఇర్రికోటి రెడ్డి, షేక్ కాజా రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ. 20 వేలు పెట్టుబడిసాయం అందిస్తామని చెప్పారు. ఆ హామీని వెంటనే అమలు పరచి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టిసిహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యర్రగొండపాలెం లోని సచివాలయం 1 జూనియర్ అసిస్టెంట్ గాయిత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలవల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతుకుటుంబంపై సుమారు 2 లక్షల 45 వేల రూపాయల రుణం ఉన్నది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి మరో ప్రక్క కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుత రబీ సీజన్ లో రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా సొమ్ము ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మన్నే సాంబశివరావు రైతులు పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.20 వేలు పెట్టుబడిసాయం అందిస్తామని చెప్పారు. ఆ హామీని వెంటనే అమలు పరచి రైతులను ఆదుకోవాలని మండల సీపీఐ కార్యదర్శి జీవి గురునాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల తహసీల్దార్ మహమ్మద్ నయీమ్‌కి వినతిపత్రం అందజేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలవల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతుకుటుంబంపై సుమారు 2 లక్షల 45 వేల రూపాయల రుణం ఉన్నది. ప్రస్తుత మండలం లో మరియు ఇతర జిల్లా ల్లో ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి మరో ప్రక్క కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుత రబీ సీజన్ లో రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా సొమ్ము ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు రాబోయే బడ్జెట్లో కేటాయించి సాగునీటి అభివృద్ధికి పాటుపడాలన్నారు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో పరిశ్రమలు రైతుల నుండి సేకరించిన భూములు వినియోగించనందున ఆ భూములు తిరిగి రైతాంగానికి అప్పగించాలని 32 మంది విద్యార్థుల ప్రాణ త్యాగాలు ప్రజాప్రతినిధులు రాజీనామాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు రంగం కాకుండా నిలుపరించేందుకు కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు రైతు నాయకులు కొర్లకుంట జానకి కోట్ల రమణారెడ్డి సిపిఐ మండల మండల కార్యదర్శి గుంటూరు శ్రీనివాస చారి గంగవరం పుల్లలచెరువు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు శిక్షణ

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని అంబవరం మరియు వెల్లుపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయుట" పై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయధికారి మాట్లాడుతూ సంవత్సరం సంవత్సరం రైతులు ఎక్కువ గా పొగాకు పంట సాగుచేస్తున్నారు దాని వలన అనేక రానున్న కాలంలో రైతులు మరియు ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు శేఖర్, మొహమ్మద్ నూర్ పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణం

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది ప్రజలు కూలీలు నిత్యం ప్రయాణం చేస్తుంటారు. అయితే వారికి సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రమాదమని తెలిసినప్పటికీ కిక్కిరిసిన ఆటోలలోనే ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. బతుకు దెరువు కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి నిత్యం పట్టణాలకు, ఇతర ప్రాంతాలకు ఎంతోమంది కూలీలు సరైన బస్సు సౌకర్యంలేక ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేటు వాహనదారులు నిబంధనలకు నీళ్ళొదిలి పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని వాహనాలను నడుపుతున్నారు. ఫలితంగా అనేక ప్రమాదాలూ జరిగాయి జరుగుతూనే ఉన్నాయి. ఈకారణంగా ఎంతో మంది వికలాంగులయ్యారు. మరికొందరు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. కూలికి వెళ్లిన వ్యక్తులు క్షేమంగా ఇంటికి చేరే వరకు ఆయా కుటుంబాల్లో ఆందోళనే. కష్టజీవుల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై చర్యలు తీసుకునేవారు కరువవడంతో ఆటోవాళ్లదే ఇష్టారాజ్యంగా మారింది తక్కువ

సమయంలో ఎక్కువ సంపాదించాలనే ఉద్దేశంతో ఆటో డ్రైవర్లు పరిమితికి మించిన ప్రయాణికులతో మితిమీరిన వేగంతో తీసుకెళుతున్నారు. నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో, రహదారులపై మలుపుల్లో బోర్లా పడటం ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ప్రమాదాలు జరగటం అక్కడికక్కడే సర్దుబాటు చేసుకొని వెళుతుండటం సర్వసాధారణమైంది. అంతేకాక ఆటోలకు సరైన పత్రాలు లేకపోవడం, డ్రైవర్లకు లైసెన్సులు లేకపోవడంతో ప్రమాదాలకు గురైన వారికి బీమాకూడా అందటంలేదు. దీనికి తోడు కొంతమంది డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమౌతున్నారు. మరికొంత మంది చిన్నవయస్సులోనే అవగాహన లేకుండా తెలిసీ, తెలియని డ్రైవింగ్ చేస్తూ, మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ నియంత్రించలేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా వాహనాల రాకపోకలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనాఉంది.

పరిమితి దాటి ఎక్కించొద్దు
- స్థానిక ఎస్సై జి.కోటయ్య

మండల వ్యాప్తంగా ఆటోవాలాలు నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి ఎక్కువ మంది ప్రయాణి కులను ఎక్కిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవటమే కాక కేసులు నమోదు చేయడం జరుగుతుందని నిబంధనల ప్రకారం డ్రైవర్ కాక ప్రయాణికులు ముగ్గురు ఉండాలని అలాకాకుండా వ్యవసాయ కూలీలను ఇష్టానుసారంగా పరిమితికి మించి ఆటోలలో ఎక్కిస్తే ఇబ్బందులకు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ప్రయాణికులు సైతం కిక్కిరిసిన ఆటోలలో ఎక్కకుండా ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేసి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరాలని కోరారు.

ముచ్చటగా మూడో తహసీల్దార్

విశాలాంధ్ర-తాళ్లూరు : కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముచ్చటగా మూడో తహసీల్దార్ తాళ్లూరు మండలానికి రానున్నారు. బదిలీల పరంపర జరుగుతూనే ఉంది. ఇప్పటికే ఇరువురు తహసీల్దార్లు బదిలీపై వెళ్లారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సింగారావు తహసీల్దార్‌గా నియమితులైనారు. ఆయన బాపట్ల జిల్లాకు బదిలీ కావటంతో ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న నాగలక్ష్మి అక్టోబర్ 28న బాధ్యతలు చేపట్టారు. అనతి కాలంలోనే ఉత్తమ పనితీరు కనపరచి కార్యాలయంలో నిత్యం పనిపై వస్తున్న రైతులకు మంచి రెవిన్యూ సేవలు అందించారు. తన పరధిలో అవినీతి లేకుండా పాలన సాగించి ఉత్తమ తహసీల్దార్‌గా ప్రజలలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సమయంలో ఏమి జరిగినదో... తెలియదు కాని... మరలా తహసీల్దార్ బదిలీ అయ్యారు. మరలా ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న సంజీవరావును తాళ్లూరు తహసీల్దార్‌గా పంపిస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు సమాచారం. అయితే ఆయన సెలవుపై వెళ్లినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ తహసీల్దార్‌గా ఉన్న ఇమ్మానియేల్ రాజును ఇన్చార్జి (ఎఫ్ఏసీ)గా నియమిస్తారా .. లేక మరోకరిని పంపుతారా.. వేచి చూడాల్సి ఉంది.

రాష్ట్ర స్థాయి పోటీలకు పెద్దారవీడు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-పెద్దారవీడు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు ఎం.కనకదుర్గ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈనెల 2వ తేదిన చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ - 14, అండర్ - 17 బాల బాలికల విభాగంలో పాఠశాల తరపున పాల్గొన్న జి.చరణ్య, జి.వైష్ణవి, జి.ప్రత్యూషా రెడ్డి, జి.పావని, వి.వెంకటేశ్వర్లు, ఎం.విజయ కాంత్, ఎం సుభాష్ నాయుడులు అత్యంత ప్రతిభ కనపరిచటంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరు ప్రకాశం జిల్లా జట్టు తరపున ఈ నెల 6, 7, 8 తేదిలతో పాటు ఇదే నెలలో 29, 30 తేదీలలో తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలులో జరిగే పోటీలలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఎం. కనకదుర్గ, ఎస్.ఎం.సి చైర్మన్ జి.శివ శంకర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు పి.దామోదరరెడ్డి ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, పాఠశాల విద్యార్థులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బీఎన్

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు మండలంలోని చల్లపాలెం గ్రామం నందు జరిగిన కరిచేటి హనుమంతరావు కుమారుడు వివాహ వేడుక కార్యక్రమంనికి హాజరై సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ పెండ్లి కుమారుడును ఆశీర్వదించి శు

భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపిమండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఆళ్ల అవినాష్ టిఎన్ఎస్ఎఫ్అదుసుమల్లి ఉపేంద్ర, సురేష్ వడ్డెంపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆనం నారాయణరెడ్డిని కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి కార్యాలయం నందు ప్రకాశం జిల్లా ఇన్చార్జ్, దేవాదాయ శాఖ మంత్రివర్యులు

ఆనం రామనారాయణ రెడ్డిని సోమవారం సంతనూతలపాడు నియోజకవర్గ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారిలో సంతనూతలపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి స్వాములు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఉన్నారు.

బీఎస్ నారాయణరెడ్డికి అవార్డు అభినందనీయం

విశాలాంధ్ర-గిద్దలూరు : గత 30 సంవత్సరాల నుండి స్వచ్ఛందంగా సేవ చేస్తున్నటువంటి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బీఎస్ నారాయణరెడ్డి సంఘ సేవకునికి ఆదివారం రాత్రి విజయవాడలోని గాంధీ నగర్‌లో ఉన్న అనంతరాయ గ్రంథాలయం నందు తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ యూవీ రత్నం దక్షిణ భారతదేశంలో స్వచ్ఛందంగా సేవ చేసేటువంటి కళాకారులు మరియు సామాజిక కార్యకర్తలను అందరిని అవార్డ్స్ తో సత్కరించారు. ఇందులో

భాగంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులకి మాజీ మాజీ రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్ కలాం పేరు మీద లైఫ్ టైం అచీవ్ మెంట్ తో నిన్నటి రోజు ప్రశంసా పత్రం మెమెంటో గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సంస్థ వ్యవస్థాపకులు మాట్లాడుతూ అనాధ శవాలకు అంత్యక్రియలు పేద పిల్లలకు ప్రజల యొక్క ఆర్థిక సహాయంతో విద్యకు తోడ్పాటు అందించడం ప్రకృతి బాగు కోసం చెట్లు నాటడం తదితర సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నటువంటి వ్యక్తికి మా చేతుల మీదుగా సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. బియస్ నారాయణ రెడ్డి సంఘ సేవకులు మాట్లాడుతూ నన్ను గుర్తించి అబ్దుల్ కలాం పేరుమీద అవార్డుతో సత్కరించినందుకు యు వి రత్నం కు ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. అవార్డు వచ్చినందుకు స్నేహితులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ధన్యవాదాలు నారాయణరెడ్డి కి తెలిపారు.

మహిళలకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర - మార్టూరు : మార్టూరులోని అమ్మ ఆశ్రమంలో సోమవారం మహిళలకు ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. మార్టూరు రోటరీ క్లబ్ సహకారంతో 20 రోజులు పాటు నిర్వహించ చనున్న కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని మార్టూరు మండల టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పఠాన్ ఖాదర్ వలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాదర్ వలీ మాట్లాడుతూ టైలరింగ్ వృత్తిలో రోజురోజుకు పురుషులు తగ్గిపోతున్న పరిస్థితిలో మహిళలు ముం దుకు రావడం అభినందనీయమని, శిక్షణకు హాజరైన మహిళలకు స్కూలు యూనిఫారం కుట్టడంలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అమ్మ ఆశ్రమ నిర్వాహకుడు గుంటుపల్లి చందు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

టైలర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - అద్దంకి : టైలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బాపట్ల జిల్లా టైలర్స్ అసోసియేషన్ కోఆర్డినేటర్ వెంగళ శెట్టి శ్రీనివాసరావు జిల్లా చేనేత,జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగమల్లేశ్వరరావుని కోరారు. మంగళవారం ఏపీ టైలర్స్ కో-ఆపరేటివ్ సొసైటీల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఏడిని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను విన్నవించుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలు ఎస్.కె ఆషా,గౌరవ సలహాదారు బాబురావు వేణుగోపాల్, కరిముల్లా, బాజీ, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయం నిర్మాణం పనులు ప్రారంభించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని గంగా పార్వతీ సమేత సోమేశ్వర స్వామి దేవాలయం పనులు త్వరితగతిన ప్రారంభించాలని ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ నిరసన తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో నూతన దేవాలయం పునర్నిర్మాణం చేయడానికి పనుల ప్రారంభించి పూర్తి చేయడం మరిచారన్నారు. కూటమి ప్రభుత్వంలో గడిచిన ఐదు నెలల నుంచి ఇటుక రాయి పెట్టకపోవడంతో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దేవాలయం త్వరగా నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని నిరసన తెలియజేశారు. నిరసన తెలిపిన వారిలో బీజేపీ నాయకులు ధూళిపాళ్ళ శీను, బండ్రెడ్డి రజిని తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించండి : ఆర్డీవో

విశాలాంధ్ర - రేపల్లె : ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమం రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి అధ్యక్షతన సోమవారం ఆర్డీవో కార్యాలయంలో జరిగింది. ఈ వేదికలో మొత్తం ఐదు అర్జీలు వచ్చాయని ఆర్డీవో తెలిపారు. షేక్ ఆరీవుల్ల భూమి సర్వే నెం 142-5ను 22 లిస్ట్ నుంచి తొలగించవలసిందిగా కోరుతూ ఒకటి, గుంటూరు జిల్లా అరండల్ పేటకు చెందిన బెరక నరసింహారావు కుమారుడు బెరక శ్రీనివాసరావు ఆక్రమణకు గురైన భూమిని తనకు తిరిగి ఇప్పించవలసిందిగా కోరుతూ రేపల్లె పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి సీ.వీ. మోహన్‌రావు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంటు మరమ్మత్తులు తక్షణం చేయించి రోగులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించవలసిందిగా ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.

పి.రవి బిపిటి 202409234424 నెంబర్‌తో ఒక అర్జీని దాఖలు చేశారన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అప్లికేషన్స్ అర్జీలు ఐదు వచ్చినట్లు రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్.రామలక్ష్మి తెలిపారు. అర్జీలు పునరావృతం కాకుండా సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆర్డీవో ఈ సందర్భంగా ఆదేశాలు జారీ చేశారు.

పారిశ్రామిక ప్రగతికి లోకేష్ కృషి

డాక్టర్ కైతేపల్లి షాలెం రాజు

విశాలాంధ్ర - వేమూరు : రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి యువనేత రాష్ట్ర ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ ఎంతగానో కృషి చేస్తున్నారని టీడీపీ నేత గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెం రాజు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వారం రోజులుగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విస్తృతంగా పర్యటించి పారిశ్రామిక దిగ్గజాలను కలిసి ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులు పెట్టాలని కోరడం జరిగిందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామంగా ఉందని, పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తుందని పారిశ్రామికవేత్తల సమ్మేళ్లో వివరించి నట్టు గుర్తుచేశారు. గత ప్రభుత్వ విధ్వంసక విధానాల కారణంగా దారి తప్పిన పారిశ్రామిక విధానాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు, పారిశ్రామికవేత్తలను ఆకర్షించేందుకు మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచారన్నారు. పరిశ్రమదారుల్లో నెలకొన్నటువంటి అభద్రతా భావాన్ని

తొలగించి వారికి భరోసా ఇస్తూ తిరిగి రాష్ట్రానికి రప్పించే విధంగా మంత్రి లోకేష్ గురుతల బాధ్యత తీసుకుని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించడం జరుగుతుం దన్నారు.రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయన్న ఆలోచనతో మంత్రి లోకేష్ ప్రత్యేక కృషి చేస్తున్నారని షాలెం రాజు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి అదేవిధంగా ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువనేత లోకేష్‌బాబు యువత భవిష్యత్తు కోసం, భావితరాల భవిష్యత్తుకు రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉండాలన్న ఆలోచనతో ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు.

పట్టభద్రుల ఓటుకు దరఖాస్తు చేసుకోండి

- 2 రోజులే గడువు
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియ ఈనెల ఆరో తేదీతో ముగుస్తుందని గ్రాడ్యుయేట్ ఓటర్లు కొత్తగా ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా రేపల్లె మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి మండల తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు కోరారు. సోమవారం తన కార్యాలయంలో మీడియా ప్రతినిధితో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎమ్మెల్సీ ఎన్నికలకు కొత్తగా ఓటర్ నమోదుకు 2053 మంది దరఖాస్తు చేసుకోగా, వీటిలో 530 దరఖాస్తులను పరిశీలించి ఆమోదించడం జరిగిందన్నారు. ఈనెల ఆరో తేదీ ఓటర్ నమోదుకు తుది గడువు అని తహసీల్దార్ తెలిపారు. ఈనెల 23న డ్రాఫ్ట్

పబ్లికేషన్ జరుగుతుందని,ఈనెల 23 నుంచి డిసెంబర్ 9వరకు అభ్యంతరాలు స్వీకరణ జరుగుతుందని, డిసెంబర్ 30వ తేదీ ఫైనల్ పబ్లికేషన్ ఓటర్ల జాబితా జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇంకా దరఖాస్తులు చేసుకోని వారు ఆరో తేదీలోగా డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఓటర్ ఐడి,ఆధార్ కార్డు,ఫోటో జతచేసి ఫారం-18 నింపి, తహసీల్దార్ కార్యాలయంలో అందజేయవలసిందిగా ఆయన కోరారు.

పిచ్చి మొక్కలను తొలగించండి : ఎంపీడీవో

విశాలాంధ్ర - బల్లికురవ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోపలవున్న పిచ్చి మొక్కలను తక్షమే తొలగించాలని వైద్యశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఎంపీడీవో కుసుమ కుమారి సూచించారు. సోమవారం గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా రోజువారి ఓపి,పేషెంట్లకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలకు వచ్చే పేషెంట్లకు డాక్టర్లు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. వైద్యశాల పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుతూ క్రమం తప్పకుండా బ్లీచింగ్

చల్లించాలన్నారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను విజిట్‌చేసి పిల్లల యొక్క వివరాలు, పిల్లలకు అందిస్తున్న భోజనం మెనూను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉన్నత విద్యను బోధించాలన్నారు.

భక్తులతో పోటెత్తిన శివాలయాలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : కార్తీక సోమవారం పర్వదినం సందర్భంగా స్వామి దర్శనానికి శివాలయాలకు భక్తులు పోటెత్తారు. వేకువ జామునే స్వామి దర్శనానికి భక్తులు బారులు తీరారు. చీరాల శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం, పేరాల శ్రీ పునుగు రామలింగేశ్వర స్వామి దేవస్థానం, దేవాంగపురిలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవస్థానం, రామకృష్ణా పురంలోని శివాలయంలలో స్వామికి వివిధ ద్రవ్యాలతో ఆలయ అర్చక స్వాములు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని, దేవేరులను వివిధ రకాల ఆభరణాలతో, పుష్ప మాలికలతో సుందరంగా అలంకరించారు. భక్తులు, మహిళలు ఉపవాసం చేసి స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. కార్తీక మాసం మొదటి సోమవారం శివనామ స్మరణతో మారుమోగిపోతున్నది.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండల సమాఖ్య కార్యాలయంలో ఉల్లాస్ టీచర్స్‌కు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు డిఆర్‌డిఏ ఏపీఎం కె.మధుసూదనరావు మాట్లాడుతూ 15 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్క నిరక్షరాస్యున్ని అక్షరాస్యునిగా తీర్చి దిద్దాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన చీరాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.శివసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రూపులో ఉన్న మహిళలు అందరూ అక్షరాస్యులుగా ఉండాలన్నారు. ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ 2030 నాటికీ భారతదేశంలో నిరక్షరాస్యులుగా ఉన్న వారం దరిని అక్షరాస్యులుగా మార్చాలనే సంకల్పంతో పని చేయాలన్నారు. జిల్లా ఉల్లాస్ సూపర్వైజర్ కె.మనో రంజన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మం డలంలోని వీఓఏలు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైందని రేపల్లె పట్టణ సీఐ మల్లికార్జున్‌రావు తెలిపారు. ఇతను ఎవరికైన తెలిసినయెడల రేపల్లె టౌన్ పోలీస్ స్టేషన్ రేపల్లె టౌన్ సీఐ సెల్ నెంబర్ 8885560605 నెంబర్‌కు సమాచారం తెలియజేయవలసిందిగా సీఐ మల్లికార్జున్ రావు విజ్ఞప్తి చేశారు.

ఎస్టీలకు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మండలం బొబ్బర్లంక, కైతపల్లి, పద్దీవారిపాలెం, పిరాట్లంక, విశ్వేశ్వరం గ్రామాలకు సంబంధించిన ఎస్టీలకు ఆధార్ నమోదు సెంటర్ రేపల్లె రూరల్ మండలం చోడాయపాలెంలో ఏర్పాటు చేశామని తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

గోమాతలకు శ్రీమంతం

విశాలాంధ్ర-పర్చూరు: హిందువులు పవిత్రంగా భావించే కామధేనువులకు మండలంలోని చెన్నుభొట్ల వారిపాలెంలో సోమవారం కార్తీకమాసం మొదటి సోమవారం గోవులకు శ్రీమంతాలు చేసి వాటిపై ఉన్న దైవభక్తిని చాటుకున్నారు. గ్రామానికి చెందిన కామిశెట్టి హనుమంతరావు, సుబ్బాయమ్మ దంపతులు గోవులకు శ్రీమంతాలు చేయాలని తలంచి బంధుమిత్రులతో పాటు గ్రామస్తులను ఆహ్వానించి సాంప్రదాయబద్ధంగా మహిళలు అక్షింతలు చల్లి శ్రీమంతం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన దంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పూజారులు సీతారామశాస్త్రి, వెంకటేశ్వర శాస్త్రి తీర్థప్రసాదములు అందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

యార్లగడ్డ అంత్యక్రియల్లో ప్రముఖులు

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు ఏఎంసీ మాజీ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి సోమవారం కారంచేడులో అంత్యక్రియలుజరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పాలేటి రామారావు అంత్యక్రియల్లో పాల్గొని పాడెమోశారు. ఏఎంసీ మాజీ చైర్మన్‌లు కొల్లూరి నాయుడమ్మ, పోలూరి శివారెడ్డి, టీడీపీ నాయకులు మానం హరిబాబు, దూళిపాళ్ళ వెంకటస్వామి, పోపూరి శ్రీనివాసరావు, కామేపల్లి హరిబాబు, మిన్నెకంటి రవి, యాదవ జేఏసీ కన్వీనర్ పాలేరు నాగరాజు, బీజేపీ నాయకులు, న్యాయవాది కర్నేటి కృష్ణసింహవర్మ, తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర-పర్చూరు:గ్రామాలలో నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వయోజన విద్య పథకంలో భాగంగా వుల్లాస్(అండర్‌స్టాండింగ్ ఆఫ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటి) కార్యక్రమంలో ద్వారా శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో 15 ఏళ్ళు దాటిన వారిని మహిళా సంఘాల ద్వారా గుర్తించి వారికి వీఓఏలు అక్షరాభ్యసం చేయాలని తెలిపారు. ఫంక్షనల్, ఫినాన్సియల్, డిజిటల్ లిటరసీలో నైపుణ్యాలను పెంపొందించాలని తెలిపారు. కార్యక్రమంలో సీడీపిఓ సుభద్ర, వెలుగు ఏపీఎం రామకృష్ణ, పర్యవేక్షకులు మనోరంజనీ, వెలుగు సీసీలు విజయకుమార్, శ్రీనివాసమూర్తి, నరసింహారావు, ప్రమీలా, వీఓఏలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత : కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అధిక ప్రాధాన్యత యివ్వాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తన పరిధిలోని వాటికి జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపుగా, కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిగిలినవి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పీజీఆర్ఎస్‌లో రెవెన్యూ, డిఆర్‌డిఏ, పోలీస్, మార్కెటింగ్ ఇరిగేషన్ తదితర శాఖలకు సంబంధించి 140 అర్జీలు నమోదయ్యాయి.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అప్పుడే ప్రజలనుంచి సంతృప్తి స్థాయి పెరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో గ్లోరియా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండలంలోని అన్ని పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం మండలంలోని అన్ని గ్రామాలలో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాలను వాడుకలోకి తీసుకురావాలన్నారు. నాడప్ తొట్లులేని దగ్గర నిర్మాణాలు చేపట్టాలన్నారు. ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్త సేకరించుటకు హరిత రాయబారులను నియమించు కోవాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామంలోని మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు. ప్రతిరోజు నీటిని క్లోరినేషన్ చేయించిన తర్వాతనే ప్రతి ఇంటికి మంచినీరు సరఫరా చేయాలన్నారు. అదేవిధంగా 15వ ఫైనాన్స్ గ్రాంట్‌తో మంజూరైన పనులు వెంటనే మొదలు పెట్టవలసిందిగా తెలియజేశారు. ఈ సమావేశంలో కె.శ్రీనివాసన్,అన్ని పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

వీవోఏలను విధుల్లోకి తీసుకోవాలి : కోటయ్య

విశాలాంధ్ర - బాపట్ల : రేపల్లె నియోజకవర్గం నగరం మండలం, అద్దంకి నియోజకవర్గం జెపంగులూరు మండలం పరిధిలో తొలగించిన వీఓఏలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని జై భీమ్ రావ్ భారత పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు పఠై కోటయ్య డిమాండ్ చేశారు. వెలుగు వివోఏల మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని నిబంధనలకు వ్యతిరేకంగా తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని పఠై కోటయ్య ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కి హైకోర్టు నుంచి వచ్చినటువంటి ఆర్డర్ కాపీలను అందజేశారు. జై భీమ్ రావ్ భారత పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాంజీ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కాల పరిమితి సర్కులర్లను రద్దు చేస్తామని పోరాట సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చేసిన ఆందోళనలో చంద్రబాబు నాయుడు, లోకేష్‌లు వీవోఏల పోరాటాల వద్దకు వచ్చి హామీ ఇచ్చారని దానిని నెరవేర్చాలని రమేష్ రాంజీ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా వివోఏలను రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారని అక్రమంగా తొలగిస్తున్నారని తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాలని రమేష్ రాంజీ కోరారు. భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయ్ రాజు మాట్లాడుతూ మహిళా మార్ట్‌లను రద్దు చేయాలని పొదుపు మహిళల వద్ద డబ్బు వసూళ్లు ఆపాలని, బలవంతపు కొనుగోళ్లు ఆపాలని కోరారు. నాలుగు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కొచ్చర్ల వినయ్ రాజు కోరారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కోర్టు దిక్కర్న పిటిషన్ వేస్తామని రమేష్ రాంజీ తెలిపారు. జిల్లాలోని వివోఏలు హైకోర్టు ఇచ్చినటువంటి ఆర్డర్ కాపీని బాపట్ల జిల్లా కలెక్టర్‌కి అందించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయాలని పిడికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రావు భారత పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోతర్లంక శివ వెంకటేశ్వరరావు, అద్దంకి నియోజకవర్గం ఇన్చార్జి పులిపాటి హేబేలు,బాధిత యానిమేటర్లు పాల్గొన్నారు.

నేడు బండారు రామారావు వర్ధంతి



విశాలాంధ్ర-అద్దంకి : సత్యహరిశ్చంద్ర పాత్రకు వన్నె తెచ్చిన గొప్ప రంగస్థల కళాకారుడు స్వర్గీయ బండారు రామారావు 47వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఆయన స్వస్థలం అద్దంకిలో ఆయన విగ్రహం ఉన్న ఒంగోలులో జరిపేందుకు కుటుంబ సభ్యులు, అభిమానులు ఏర్పాట్లు చేస్తున్నారు. బండారు రామారావు 1932లోఉమ్మడి ప్రకాశం జిల్లా అద్దంకిలోని నంబూరివారిపాలెంలో జన్మించారు. రామారావు తండ్రి సుబ్బయ్య భాగవతాలు చెప్పేవాడు. దీంతో చిన్ననాటి నుంచి రామారావుకు కళలపట్ల ఆసక్తి కలిగి నాటకాలు నటించడం ప్రారంభించాడు. ఉపాధ్యాయ వృత్తిని వదులుకొని తనతోటి రంగస్థల మిత్రులతో కలసి శ్రీరామనాట్య మండలిని స్థాపించారు. కురుక్షేత్రం, గయోపాఖ్యానం, రామాయణం, బాలనాగమ్మ, పల్నాటియుద్ధం, శ్రీకృష్ణుడు, సత్యహరిశ్చంద్రల పాత్రలు రామారావుకు విశేష ఖ్యాతిని తెచ్చిపెట్టాయి. గుర్రం జాషువా రచించిన శ్మశానవాటికలోని పద్యాలను సత్యహరిశ్చంద్ర కాటి సన్నివేశంలో సత్యహరిశ్చంద్ర పాత్రకు ప్రాణంపోసి ఎంతోమంది కళాకారులకు ఆదర్శప్రాయులయ్యారు.

మాలదారులకు ప్రతిరోజు సద్ది

విశాలాంధ్ర- యద్దనపూడి : మండలంలోని పూనూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ నిదానంపాటి లక్ష్మీ అమ్మవారి ఆలయంలో అయ్యప్ప స్వాములు, దుర్గ భవానీలు, లక్ష్మీ భవానీలకు, సద్ది ప్రారంభించినట్లు నిర్వాహకులు వంకాయలపాటి సుబ్బారావు తెలిపారు. దాతల మార్చూరు గ్రామానికి చెందిన పుట్టా నాగేశ్వర రావు కుమారుడు పుట్టా చంద్రశేఖర్, పూనూరు గ్రామ వాస్తవ్యులు గవిని వెంకటరావుల ఆర్థిక సహాయంతో ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు సద్ది కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. పరిసర గ్రామాలకు చెందిన మాలదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 30 వరకు కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సాంబయ్య,శివయ్య,శంకరు నిర్వహణ బాధ్యతలు చేపట్టారు.

వీఆర్ఎస్ విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర - చీరాల : ఇంటర్ కంట్రీ చాంపియన్ షిప్ పోటీలలో వీఆర్ఎస్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని కళాశాల ప్రిన్సిపల్ పొగడదండ రవి కుమార్ తెలిపారు. ఆంధ్రకేసరి ప్రకాశం యూనివర్సిటీ ఇంటర్ కాలేజి క్రాస్ కంట్రీ చాంపియన్ షిప్ పోటీలు యార్లగడ్డ అన్నపూర్ణాంబ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహిం చారు. ఈ పోటీలలో యలమంచిలి గ్రూప్ ఆఫ్ డెవలప్మెంట్ ఫౌండేషన్ చే నడుపబడుచున్న వీఆర్ఎస్, వైఆర్ఎన్ విద్యా సంస్థల విద్యార్థులు వాసుమల్ల నవీన్, దేవరకొండ భరత్ కుమార్, పసుమర్తి కార్తీక్, మీసాల వేణు మాధవ్, కట్టా తరుణ్ కుమార్, బత్తుల వెంకట మోహన్, కోట నాగాంజనేయులు పాల్గొని పది కిలో మీటర్ల పరుగు పందెంలో చాంపియన్ షిప్ ట్రోఫీని సాధించారు. పసుమర్తి కార్తీక్, కోట నాగాంజనేయులు,దేవరకొండ భరత్ కుమార్ ముగ్గురు నేషనల్ సెలక్షన్స్‌కు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అభి నందన సభ నిర్వహించి విద్యార్థులను అభినం దించారు. యలమంచిలి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత యలమంచిలి రామకృష్ణ, కళాశాల అకడమిక్ డైరక్టర్ ప్రిన్సిపాల్ డాక్టర్ పొగడదండ రవికుమార్,స్టూడెంట్ వెల్ఫేర్ జనరల్ మేనేజర్ పట్టాభి దానయ్య,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో నైపుణ్యాన్ని పెంచేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి ఆర్ జనార్దన్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో సోమవారం అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో 18 సంవత్సరముల నుంచి 59 సంవత్సరాలలోపు వయసుగల వారిని గుర్తించాలన్నారు. గుర్తించిన వారికి ఏ ఏ పనులు నేర్పించాలో వారికి ఆ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులై ఉండి ఆసక్తి ఉంటే నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో కల్పన పాల్గొన్నారు.

మార్మోగిన శివాలయాలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : కార్తీక మాసంలో మొదటి సోమవారం కావడంతో పుల్లలచెరువు భవాని శంకరాలయం నందు శతకోడులో సప్త కోటేశ్వర ఆలయంలో, ముటుకులలో శివాలయంలో, చాపలమడుగు భవాని శంకరాలయంలో మరి వేముల శివాలయంలో సోమవారం వేకు జ్యాము నుంచి స్థాన జప అర్చన పూజలలో భక్తులు తండోపతండాలుగా శివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

అక్రమ మద్యం స్వాధీనం

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని పొదల గుంటపల్లెలో అక్రమంగా మద్యం అమ్ముతున్న చెరెడ్డి రమణారెడ్డి వద్ద నుంచి 37 మద్యం బాటిల్స్ 180ఎంఎల్‌లను స్వాధీనం చేసుకొని, అరెస్టు చేసినట్లు గిద్దలూరు అర్బన్ సీఐ కే సురేష్ తెలిపారు.

ఆటో బోల్తా.. యువకుడు మృతి

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక కేజీబీవీ పాఠశాల వద్ద మలుపులో ఆటో బోల్తా పడి అయ్యప్ప మాల ధరించిన యువకుడు సోమవారం మృతి చెందాడు. తెలిసిన వివరాలు... స్థానిక బ్రహ్మరావుపేటకు చెందిన బత్తుల నారాయణ కుమారుడు గురుప్రసాద్ (15) అయ్యప్ప మాల ధారణ వేయటంతో తోటి స్వాములతో కలిసి మధ్యాహ్న భోజనానికి అడ్డరోడ్డులోని ఆంజ నేయస్వామి దేవాలయానికి వెళ్ళి ఆటోలో వస్తున్నారు. వేగంగా వస్తున్న ఆటో కేజీబీవీ వద్ద గల పెద్ద మలుపులో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని దర్శి వైద్యశాలకు తరలిస్తుండగా తీవ్రంగా గాయపడిన గురు ప్రసాద్ మార్గ మధ్యంలోనే మృతి చెందినట్లు సమాచారం. బత్తుల నారాయణకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు కలరు. గురు ప్రసాద్ మృతితో నారాయణ ఇంట తీవ్ర విషాదం నెలకొంది.

వెంకటసాయికి ఆశీర్వాదం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు గ్రామానికి చెందిన ఒంగోలు విశాలాంధ్ర రిపోర్టర్ గంగినేని నాగేశ్వరరావు కుమార్తె గంగినేని జాస్మి వెంకట సాయి పుష్పాలంకరణ వేడుకల కార్యక్రమానికి టీడీపీ నాయకులు, విశాలాంధ్ర బ్యూరో అలుగుల సురేష్ హాజరై ఆశీర్వదించారు. వారిలో సీపీఐ నాయకులు కరువాది సుబ్బారావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు, బాపట్ల పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావులపల్లి సురేష్, సుబ్బారావు విలేకరులు కొంపల్లి వీరభద్రరావు, గుంటూరు శేషారావు, నల్లగట్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-పామూరు : బాల్య వివాహాలు నిర్వహించిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ బి.వి.రమణారావు అన్నారు. సోమవారం స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై ఎంపీడీవో కార్యాలయంలో వీఆర్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్ వాడి కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా సిడిపిఓ సరోజిని తహసీల్దార్ రమణారావు, ఎంపీడీవో సురేష్, ఎంఈఓ కరుణ కుమారి లు మాట్లాడుతూ బాల్యవాహాలపై కఠిన చట్టాలు వచ్చాయని అందుకు పాల్పడేవారు ఎంతటి వారైనా శిక్షకు గురికాక తప్పదని హెచ్చరించారు. అమ్మాయి కనీస వయసు 18, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం జరిపించాలన్నారు. బాల్యవివాహ నిరోధక చట్టం 2006 11(1)సెక్షన్ ప్రకారం 2 సంవచ్చరాల వరకు కఠిన కారాగార శిక్ష, ఒక రూ.లక్ష జరిమానా విధించవచ్చన్నారు. మండలంలో ఎక్కడైనా బాల్యవాహాలు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే పోలీసులు, ఐసిడిఎస్, స్వచ్ఛంద సంస్థలు, 1098 హెల్ప్ లైన్ కి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు గోళ్ల పద్మజ,పార్వతి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ది గుంటూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-కనిగిరి : మార్కాపురం పట్టణంలో సోమవారం నూతన బ్రాంచ్ ది గుంటూరు కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రారంభోత్సవంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, కందుల రామిరెడ్డి, బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, అధికారులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు వేయండి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని జేబీకే పురం గ్రామంలో సోమవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ మాట్లాడుతూ రైతులు పొగాకు పంట బదులుగా ప్రత్యామ్నాయం పంటలు వేయాలని సూచించారు. జిల్లాలో అధిక సంఖ్యలో పొగాకు సాగు చేయడం వల్ల దానికి ధర తగ్గే అవకాశం ఉందని, కావున మండలంలోని రైతులు పొగాకు బదులు కంది, మినుము, శనగ వంటి పంటలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, షేక్ జాబేర్ గ్రామ సర్పంచ్ కె.వెంకట లక్ష్మమ్మ, రైతులు పాల్గొన్నారు.

బీఎల్వోలు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-కొండపి : స్పెషల్ క్యాంపెయిన్ డే రోజు విధిగా ఆయా బూత్‌ల్లో బూత్ లెవెల్ అధికారులు అందుబాటులో ఉండాలని తహసీల్దార్ మురళి సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో బూతు లెవల్ అధికారులతో సోమవారం తాసిల్దార్ మురళి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్పెషల్ క్యాంపెయిన్ డే రోజులైనా ఈనెల 9,10, 23 , 24 తేదీల్లో తప్పనిసరిగా బూతులో ఉన్న అధికారులు ఆయా బూత్‌ల్లో అందుబాటులో ఉండాలన్నారు. దరఖాస్తుదారుల దగ్గర నుంచి వచ్చిన క్లెయిమ్స్ అభ్యంతరాలు స్వీకరించాలన్నారు. 17 నుంచి 18 సంవత్సరాల వయసు గల యువతి , యువకులను గుర్తించి వారి చేత ఫారం 6 లను దరఖాస్తు చేయించాలన్నారు. మీ పోలింగ్ ఏరియా యొక్క పూర్తి సమాచారం ప్రతి బూత్ స్థాయి అధికారి వద్ద ఉండాలన్నారు. స్పెషల్ క్యాంపైన్ ఉండే రోజు నందు మీకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి బి ఎల్ వో కొండపి గ్రూప్ నందు ఫోటోలు పోస్ట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు అంబేద్కర్ నగర్‌లో సీసీ రోడ్లు , కాలువల పునర్నిర్మాణం కొరకు సోమవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. రూ. 80 లక్షల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో సీసీ రోడ్లు, సైడు కాలువలు లెవెల్ క్రాసింగ్ పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మక్కిన కోటేశ్వరరావు, టంగుటూరు సర్పంచ్ మమత, ఈవో హరిబాబు, అంబేద్కర్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేపట్టాలని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు(ఏడీఏ) కే బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని నూజిల్లపల్లి, మారెళ్ళ గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేయడంపై గ్రామస్థాయిలో సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కే బాలాజీ నాయక్ హాజరయ్యారు, ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫారుక్ మాట్లాడుతూ పొగాకు సాగుకు బదులు అపరాలు, చిరుధాన్యాలు సాగు చేయాలన్నారు. వాటి వల్ల ఖర్చు తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. ఏ డి ఏ కే బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలకు బదులుగా మొక్కజొన్న, మినుము, పెసర, శనగ పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వి ఏ ఏ లు కే ఆనంద్ కుమార్, టీ బాల వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం పర్యాటక కేంద్రమైన భైరవకోనను కార్తీక సోమవారం కావడంతో మండల సీనియర్ వైసీపీ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భైరవకోనలోని కాళభైరవేశ్వరున్ని, త్రిముఖ దుర్గాంబను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నారాయణరెడ్డిని శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రమణారెడ్డి, ముత్యాల భాస్కర్‌రెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యలూరివారిపల్లి సర్పంచి ముత్యాల భారతి నారాయణరెడ్డి దంపతులచే భైరవకోనలో ఏర్పాటు చేస్తున్న గోశాల పనులను వారు పర్యవేక్షించారు.

బెల్ట్ షాపులపై కఠిన చర్యలు

విశాలాంధ్ర-పిసిపల్లి : మండలంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పీసీపల్లి ఎస్సై జి కోటయ్య హెచ్చరించారు. పీసీపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం తరలించి విక్రయాలు జరిపినా చర్యలు తీసుకుం టామన్నారు. గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని సమాచారం వస్తే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

రీ సర్వే గ్రామ సభకు అర్జీలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని రుద్రవరం లక్ష్మీపురం గ్రామాలలో సోమవారంతో ముగిసిన రీ సర్వే రెవెన్యూ గ్రామ సభలకు రైతుల నుంచి 45 అర్జీలు దాఖలు అయ్యాయిని తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకుట్ల శరత్ బాబు , డిప్యూటీ తహసీల్దార్ ఏం మాబు సుభాని, ఐపి రామ్ తేజ్ వీఆర్వో ఎం శ్రీనివాసులు, గ్రామ సర్వేయర్ మాధవరావు, సర్పంచ్ ఎం రామానాయుడు, మన్నం సుబ్బారావు పాల్గొన్నారు.

పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి

విశాలాంధ్ర-కొండపి : పొగాకు రైతులు పొగాకు సాగును తగ్గించుకొని ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డి విజయ్ కుమార్ రైతులకు సూచించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని మూగచింతల, నన్నూరుపాడు, పెరిదేపి గ్రామాల్లో రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రేపల్లె ఆర్టీసీ డిపోపై అధికారుల నిర్లక్ష్యం

- ఇన్చార్జీ మేనేజర్‌తో డిపో నిర్వహణ
- డిపో పరిసరాలు అపరిశుభ్రం
- పేరుకుపోతున్న చెత్తాచెదారం
- నిరుపయోగంగా టాయిలెట్లు
- దూరప్రాంతాలకు నిలిపివేసిన ఆర్టీసీ సర్వీసులు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె డిపోలో ప్రయాణికులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో ఆర్టీసీ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందినట్లు ప్రజలు వాపోతున్నారు. ఈ డిపోకు నిదర్శనం రేపల్లె - వేమూరు నియోజకవర్గాలకు ప్రధాన కేంద్రంగా రెవెన్యూ డివిజనల్ కేంద్రంగా ఉన్న రేపల్లె డిపోలో మేనేజరు పోస్టు ఏడాదికాలంగా ఇన్‌ఛార్జితోనే సాగుతూ ఉంది. తెనాలి డిపో మేనేజర్ రాజశేఖర్ ఇన్చార్జ్ మేనేజర్‌గా వ్యవహరిస్తూ ఉన్నారు. అడపాదడప వచ్చి వెళ్తున్నారే తప్ప బస్సుల నిర్వహణ, ప్రయాణికులకు కావలసిన ఆర్టీసీ సర్వీసులు, దూర ప్రాంతాలకు అందున కార్తీకమాసంలో శైవ క్షేత్రాలకు, పంచారామాలకు, నడపవలసిన బస్సులు గురించి గానీ విశాఖపట్నం, భద్రాచలం, తిరుపతి, శ్రీశైలం, నాగార్జునసాగర్, వంటి ప్రాంతాలకు బస్సుల నూతన సర్వీసులను ప్రవేశ పెట్టడంలో ఎలాంటి చర్యలు నేటి వరకు రేపల్లె డిపోలో లేవు, రేపల్లె నుంచి బాపట్ల జిల్లా ఏర్పడి మూడు సంవత్సరాల పైబడిన జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే రేపల్లె నుంచి ఎక్స్ప్రెస్ సర్వీసులు వుండవు, పల్లె వెలుగు బస్సులను మాత్రమే నడుపుతున్నారు. అంతేకాకుండా డిపో నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తంగా ఉండటమే కాకుండా డిపో అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. డిపో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటమే కాకుండా దట్టమైన పిచ్చి చెట్లు మొలిచి డిపో ప్రాంగణంలో చెత్తాచెదారం పేరుకుపోయి, పారిశుధ్యం క్షీణిస్తున్నప్పటికీ సరైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అంతేకాకుండా డిపో ఆవరణలో ఎంతోకాలంగా ప్రయాణికులకు అందుబాటులో ఉన్న మరుగుదొడ్లు స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా నిర్మించిన మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో వాటిని నిరుపయోగంగా గాలికి వదిలేశారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆవరణలో నిరుపయోగంగావున్న మరుగుదొడ్లు నుంచి దుర్వాసన వెదజల్లుతుంది. ఇటీవల పబ్లిక్ టాయిలెట్లను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పజెప్పడంతో వారు పే అండ్ యూస్ ఛార్జీలు టాయిలెట్లకు ఉపయోగిస్తూ ఉండటంతో ఆవరణలో నిర్మించిన మరుగుదొడ్లను ప్రయాణికులు ఉపయోగించుకునేందుకు వీలు లేకుండా ప్రత్యేకంగా టాయిలెట్లు కోసం నిర్మించిన వాటిని వాడుకోలేకుండా నిరుపయోగంగా వదిలివేయడంతో ప్రయాణికులు ఆర్టీసీ అధికారులపై మండిపడుతున్నారు. సుమారు 10 కిలోమీటర్లు దూరంలోని కృష్ణాజిల్లా అవనిగడ్డ డిపో, రేపల్లె పట్టణం డిపో కన్నా చాలా చిన్న డిపో అయినప్పటికీ ఈ డిపో నుండి అరుణాచలం, శ్రీశైలం, భద్రాచలం, శబరిమలై, విశాఖపట్నం, బెంగుళూరు,వంటి దూర ప్రాంతాలకు అవనిగడ్డ డిపో నుండి బస్సులను నడుపుతున్నారు. రేపల్లె డిపో నుండి మాత్రం దూరప్రాంతాలకు బస్సులను పూర్తిగా రద్దు చేశారు. నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రయాణికుల నుంచి సరైన ఆదరణ లేదంటూ సంబంధిత జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, జోనల్ మేనేజర్ల సమావేశాల్లో రేపల్లె డిపో అభివృద్ధి గురించి ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సులను పెంచి నడపాలనేటువంటి ఆలోచన లేకపోవడం శోచనీయం. దూరప్రాంతాలకు నడపాలంటే సరైన మైలేజీ రావటం లేదంటూ ఆర్టీసీ అధికారుల కుంటి సాకులతో కొత్త సర్వీసులను నడపడం పూర్తిగా నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు గుంటూరు,విజయవాడ బస్టాండ్లకు వెళ్లి అక్కడి నుండి శ్రీశైలం,విశాఖపట్నం,బెంగుళూరు,హైదరాబాదు, అరుణాచలం,తిరుపతి,శబరిమలై,వెళుతున్నారు. ఇప్పటికైనా రేపల్లె నియోజకవర్గం రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ ఇలాకాలోని డిపోకు పూర్తి కాలపు మేనేజర్‌ను నియమించాలని,డిపో నిర్వహణ సక్రమంగా ఉండాలని, పరిసరాలు అపరిశుభ్రంగా లేకుండా డిపో ఆవరణ శుభ్రంగా ఉండే విధంగా డిపో నందు ప్రయాణికులకు త్రాగునీరు సక్రమంగా ఉండే విధంగా ఆర్టిసి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, దూర ప్రాంతాలకు ఎక్స్ప్రెస్ సర్వీసులు నడపాలని ప్రయాణీకులు కోరుతున్నారు. దశాబ్దాల చరిత్ర కలిగిన రేపల్లె డిపో నిర్వహణ అభివృద్ధి పై పాలకులు, అధికారులు నిర్లక్ష్యం విడనాడి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని నియోజకవర్గ ప్రజలు, ప్రయాణికులు, పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ వై.కిషోర్ బాబు,పద్మశాలీయ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ ఆర్.శ్రీనివాసరావు, పట్నాభివృద్ధి సంఘ కార్యదర్శి సివి.మోహన్ రావు, వినియోదారుల సంఘం కార్యదర్శి ఎం.రామకృష్ణ తదితరులు కోరుతున్నారు.

భారతీ విద్యార్థికి ద్వితీయ స్థానం

విశాలాంధ్ర - చీరాల : చీరాల విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి యూనివర్సిటీ అంతర్ కళాశాల క్రాస్ కంట్రీ రన్ పోటీలలో ద్వితీయ స్థానంలో భారతీ డిగ్రీ కళాశాల విద్యార్థి కీర్తి మహేష్ నిలిచాడు. సోమవారం వైపి గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ పోటీలలో మహేష్ ద్వితీయ స్థానంలో నిలిచి నవంబర్ 17,18,19 తేదీలలో బెంగుళూరులోని మంగుళూరు యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. మహేష్‌కి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ యేసు రెడ్డిని కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినం దించారు.

నాగేంద్ర స్వామికి కోన ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కర్లపాలెం : మండల పరిధిలోని నల్లమోతువారిపాలెం గ్రామంలో ఉన్న నాగేంద్ర స్వామీ దేవస్థానంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించారు.అనంతరం దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏడుకొండలు, కార్యవర్గ సభ్యులు నాగేశ్వర రెడ్డి,కిరణ్, దుర్గా పాల్గొన్నారు.

పనబాక లక్ష్మికి నేతల శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : టీటీడి బోర్డు సభ్యులుగా కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి ఎంపిక చేయడం శుభ పరిణామని తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దాల డేవిడ్ పేర్కొన్నారు. బాపట్ల నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు టీటీడీ బోర్డు సభ్యురాలిగా ఎన్నికైన పనబాక లక్ష్మిని కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఎంతో అనుభవం కలిగిన పనబాక లక్ష్మికి టీటీడీ బోర్డు సభ్యునిగా ఎంపిక చేయడం సంతోషకరమన్నారు.టీటీడీ బోర్డు సభ్యునిగా ఎంపిక చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లేళ్ల వెంకటప్పయ్య, మంతెన రామచంద్ర రాజు, మద్దిబోయిన తాతయ్య, ఆసిఫ్ హుస్సేన్, పఠాన్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించండి : ఓబుల్‌రెడ్డి

విశాలాంధ్ర-తాళ్లూరు : తాళ్లూరు గ్రామ శివారున దశాబ్దాలకాలంగా నివాసముంటున్న పాములకాలనీ స్థలంలో కొంత బాగం ఆక్రమణకు గురైందని, ఆక్రమణలు తొలగించి పాముల కాలనీ వాసులకు తగు న్యాయం చేయాలని మండల టీడీపీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి తహసిల్దార్‌కు విన్నవించారు. తాళ్లూరు తహసీల్దార్ కార్యాలయంలో తాళ్లూరు పాముల కాలనీ వాసుల కష్టాలను తహసీల్దార్ నాగలక్ష్మికి సోమవారం వివరించారు. 5 నెలల క్రితమే పాముల కాలనీ వాసుల స్థలంలో ఆక్రమణలు జరుగుతున్నాయని తమ స్థలాన్ని ఆక్రమణ గురి కాకుండా చూడాలని కాలనీ వాసులు ముగ్గురు తహసీల్దార్లకు చెప్పినా న్యాయం జరగలేదన్నారు. ఆక్రమణదారుడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డులను పీకి వేసినా పట్టించుకోలేదన్నారు. ఎస్సై తాను ఆక్రమణలు తొలగించలేనని, తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది. తొలగింపు చర్యలు చేపడితే తాము బంధోబస్తు కల్పిస్తామంటున్నారన్నారు. మీరు చొరవ తీసుకుని ఆక్రమణప్రాంతాన్ని తొలగించాలని విన్నవించారు. దీంతో తహసీల్దార్ మాట్లాడుతూ ఎస్సైను సంప్రదించి తగు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్య క్రమంలో ఆయన వెంట టీడీపీ ఎస్సీసెల్ మాజీ అధ్యక్షుడు అనపర్తి సుబ్బారావు, పాముల కాలనీ వాసులు ఉన్నారు.

అర్జీలు త్వరగా పరిష్కరించాలి : ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కుటుంబ కలహాలు,అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర అనేక సమస్యలతో మొత్తం 34 మంది అర్జీలను అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను చట్ట పరిధిలో వేగంగా పరిష్కరించాలని, వృద్ధుల, మహిళల ఫిర్యాదులకు ముఖ్య ప్రాధాన్యతనివ్వాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించబడుతుందన్నారు. ప్రజలు స్వయంగా వచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో తెలుపవచ్చని,వాటిని చట్ట పరిధిలో వేగవంతంగా పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి.ఆర్.ఎస్ ఇంచార్జ్ సీఐ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.